
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 22 నవంబర్ 2026 పేజీలు:17



నేరడలో ఘనంగా అయ్యప్ప పడి పూజ

నియోజకవర్గ సుభిక్షంగా ఉండాలి:

- ఎమ్మెల్యే వేముల

02

కుటుంబాలకు కాంగ్రెస్ సర్కార్ భరోసా..

ఇందిరమ్మ బీమా తో ఆర్థిక రక్షణ కవచం

- కుటుంబ పెద్దకు ఆపద వస్తే ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా



అండగా నిలవడమే లక్ష్యం -- ఎమ్మెల్యే మందుల సామెల్- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, నవంబర్ 21,(ప్రజా జ్యోతి):

తెలంగాణలోని ప్రతి నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. 'ప్రతి ఇంటికి ఒక భరోసా' అనే నినాదంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించి మాట్లాడారు.కుటుంబ పెద్ద కు ఏదైనా అనుకోని ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా జీవిత బీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రతి కుటుంబానికి భద్రత, భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

మిగతా 2 లో

ప్రతి కుటుంబానికి బీమా... ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా...!

- 18 నుండి 59 సంవత్సరాలు కలిగిన కుటుంబ పెద్ద అర్హులు- రేషన్ కార్డు ప్రామాణికంగా అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రత్యేక కౌంటర్ల తో నమోదు - జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

- కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకే ప్రభుత్వం

వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ,నవంబర్ 21,(ప్రజాజ్యోతి)

పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్)అన్నారు. శనివారం మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని బంగారుగడ్డ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు, నమోదు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి హాజరయ్యారు.

మిగతా 2 లో

పేదల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- నకిరేకల్ నియోజకవర్గానికి 6,300 కొత్త పెన్షన్లు మంజూరు

- డిసెంబర్‌లో 800 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ:

ప్రభుత్వ విప్ వేముల వీరేశం

నకిరేకల్/నల్గొండ, జిల్లా ప్రతినిధి నవంబర్ 21: (ప్రజా జ్యోతి)

పేదల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరాగాంధీ చౌక్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



మిగతా 2 లో

ప్రతి కుటుంబానికి భీమా... ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా...!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, 1500 ఇండ్లకు డిసెంబర్ 9న భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద 5 లక్షల పరిమితిని 10 లక్షలు చేయడం జరిగిందని, ఈనెల 19న, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించి రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రస్తుతం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులని రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి ఈ పథకాన్నిప్రవేశపెట్టిందని, ఇదివరకే వివిధ రకాల జీవిత బీమా పథకాలు ఉన్నప్పటికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. అందువల్ల మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ పథకం కింద నమోదుకావాలని, ఇందుకు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డులలో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఈ పథకం వినియోగించుకోవడంతోపాటు, విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబం నమోదు కావాలని, 18 నుండి 59 సంవత్సరాల లోపు ఉండి రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం నమోదు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారికి తర్వాత ప్రభుత్వ విధివిధానాలు ప్రకటించగానే నమోదు చేయడంజరుగుతుందన్నారు. ఈ పథకంలో భాగంగా కుటుంబంలో ఆర్జించే వ్యక్తి మరణిస్తే ప్రభుత్వం 5 లక్షల రూపాయల జీవిత బీమా ఇస్తుందని ,ఈ పథకం కింద నమోదు చేసుకునేందుకు కుటుంబం లో ఆర్జించే వ్యక్తి ఆయి ఉండాలని, అలాగే నామినిని ప్రతిపాదించాలని, కుటుంబంలోని అందరి సమ్మతితో భీమాదారు, నామిని వివరాలు, మొబైల్ ఫోన్ నెంబర్ వివరాలతో గ్రామపంచాయతీ లేదామున్సిపల్ వార్డులో ఏర్పాటు చేసే కౌంటర్లలో నమోదు చేయించాలనికోరారు. ఇందుకోసం కౌంటర్ల వద్దకు వస్తే రెండు నిమిషాలలో నమోదును పూర్తి చేయడంజరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు ఆధారంగా ముందే వివరాలు కలిగిన ఫామ్స్ ఉంటాయని, దరఖాస్తు చేసుకున్న వారికి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఎలాంటి బీమా ఉన్నప్పటికీ ఈ బీమా వర్తిస్తుందని , ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు అయితే పెన్షన్లు రద్దు కావని, ఎక్కడ నివాసం ఉంటే అక్కడ ఈ పథకం కింద నమోదు చేసుకోవచ్చని, అంతేకాక రేషన్ కార్డు ఆధార్ చిరునామాలలో మార్పులు ఉన్నట్లయితే దరఖాస్తుదారు కోరుకున్న చోటే చిరునామా నమోదు చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు లేని వారికి కూడా తర్వాత ఈ పథకం కిందదరఖాస్తుల స్వీకరించడం జరుగు తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, ఆర్డీవో రమణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ, పట్టణ కాంగ్రెస్ పార్టీ టూ టౌన్ అధ్యక్షుడు మోయిజ్,ఆలగడప గిరిధర్ మాట్లాడారు. తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

పేదల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి



సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఏ కారణంతోనైనా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రూ.5 లక్షల జీవిత బీమా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకానికి సంబంధించిన ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని, 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారికి ఈ పథకం వర్తిస్తుందని వివరించారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి బీమాదారుగా ఉండాలని, ఒకరు లేదా ఇద్దరిని నామినీలుగా నియమించుకోవచ్చని తెలిపారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి కుటుంబం ఈ బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపల్ వార్డులు, గ్రామపంచాయతీల పరిధిలో అర్హులైన వారందరూ 100 శాతం నమోదు చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన చేయూత పింఛన్ల పథకంలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గానికి 6,300 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. మరో రెండు నుంచి మూడు వందల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, వాటిలో అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. డిసెంబర్‌లో నియోజకవర్గంలో ఇళ్లు లేని 800 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. సొంత ఇంటి స్థలం ఉన్న జర్నలిస్టులకు సైతం ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇళ్లు లేని వారు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నకిరేకల్ పట్టణంలో ఇంటి స్థలం కూడా లేని 200 మందికి పైగా నిరుపేదలు ఉన్నారని, వారికి ఇంటి స్థలాలు కల్పించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. రేషన్ కార్డు కలిగి ఉండి, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న కుటుంబ పెద్దలు ఈ పథకానికి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యుల్లో ఎంతమందినైనా నామినీలుగా నియమించుకునే అవకాశం ఉందని, మైనర్లు ఉన్న సందర్భంలో వారి తరఫున తగిన నామినీని ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.ప్రస్తుతం ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఈ పథకానికి నమోదు చేసుకోవచ్చని, ప్రతి మున్సిపల్ వార్డులో వార్డు అధికారులను నియమించినట్లు చెప్పారు. మొబైల్ ఫోన్ ద్వారా వెబ్ పోర్టల్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, వార్డులు, గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో నమోదు చేసుకున్న వెంటనే రసీదు అందజేస్తారని వివరించారు. ఫోన్ నంబర్ లేదా ఆధార్ నంబర్‌లో తప్పులు ఉన్నవారు వాటిని సరిచేసుకుని పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

నేరడలో ఘనంగా అయ్యప్ప పడి పూజ

మొదటిపేజీ తరువాయి

చిట్యాల నవంబర్ 21 ప్రజా జ్యోతి ;



నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం నేరడ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి స్వగృహంలో అయ్యప్ప స్వామి పడి పూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాస్ నేతతో కలిసి పడి పూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.అయ్యప్ప మాలధారులు చేసిన భజనలు, పూజా కార్యక్రమాలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నింపాయి.చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.పూజను విజయవంతం చేయడానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో నార్మెక్స్ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి,దుబ్బాక అమరేందర్ రెడ్డి(ఎన్నారై),మండల పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, మిర్యాల వెంకటేశం, దామనూరి అశోక్,గ్రామస్తులు, అయ్యప్ప స్వాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కుటుంబాలకు కాంగ్రెస్ సర్కార్ భరోసా.. ఇందిరమ్మ బీమా తో ఆర్థిక రక్షణ కవచం

మొదటిపేజీ తరువాయి

అనంతరం మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు 8,7,500 రూపాయల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా,తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో చలపతి, ఎంపీఓ సందీప్, గ్రంధాలయ చైర్మన్ గంగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నాయకులు మరగాని వెంకటయ్య,పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను యువజన సంఘం నాయకులు పొన్నాల సృజన్, కాసర్ల గణేష్, పెద్దబోయిన అజయ్, మాచర్ల అనిల్, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఓ అధికారులమంటూ వాహన డ్రైవర్‌కు టోకరా..

డబ్బుల వసూలు

ముగ్గురు నిందితుల అరెస్ట్..జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

- సూర్యాపేట డీఎస్పీ వి.ప్రసన్న కుమార్

చివ్వెంల నవంబర్ 21(ప్రజాజ్యోతి):

ఆర్‌టీఓ అధికారులమని నమ్మించి జాతీయ రహదారిపై వాహన డ్రైవర్‌ను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ముగ్గురు వ్యక్తులను చివ్వేంల పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితులను శనివారం అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సూర్యాపేట డివిజన్ డీఎస్పీ వి.ప్రసన్న కుమార్ తెలిపారు.

వాహనాన్ని అడ్డగించి డబ్బుల డిమాండ్

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట పట్టణంలోని పిల్లలమర్రికి చెందిన దాసరి రమేష్‌కు చెందిన ఽ+ 29 ఽ 0335 నంబరు గల డీసీఎం వాహనంపై మర్యాద సైదులు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.ఈ నెల 13న ధాన్యం లోడింగ్ కోసం మహబూబాబాద్ జిల్లా గూడూరుకు వెళ్లిన వాహనం, ధాన్యం లోడ్ చేసుకొని కోదాడలోని రైస్ మిల్లుకు తిరిగి వస్తుండగా రాత్రి 8.45 గంటల సమయంలో చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధిలోని వల్లభాపురం సమీపంలో ముగ్గురు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వచ్చి వాహనాన్ని బలవంతంగా అడ్డగించారు.తాము ఆర్‌టీఓ సిబ్బందిమని డ్రైవర్‌ను నమ్మించి, వాహన పత్రాలు తనిఖీ చేయాలంటూ బెదిరించి డబ్బులు



డిమాండ్ చేశారు. వాహన యజమానికి ఫోన్ చేయించి మొదట రూ.5 వేల డిమాండ్ చేయగా, చివరకు రూ.1,500 ఫోన్‌పే ద్వారా బదిలీ చేయించుకున్నారు.అంతటితో ఆగకుండా వాహనంలోకి ఎక్కి ఖర్చుల కోసం ఉంచిన నగదును సైతం బలవంతంగా తీసుకున్నారు.అనంతరం డ్రైవర్‌ను కిందకు నెట్టివేసి బైక్‌పై పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదు మేరకు చివ్వేంల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బైక్ ఆధారంగా నిందితుల గుర్తింపు

నేరానికి ఉపయోగించిన ఖా-29-ఖా-6397 నంబరు గల పల్సర్ బైక్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.ఈ క్రమంలో శనివారం దురాజ్‌పల్లి శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వారిలో చివ్వేంల మండలం గుంజలూరు గ్రామానికి చెందిన దారోజు రాజేంద్ర చారి అలియాస్ రాజు (35),సుంకరి శ్రీనివాస్ (42),పరాల ముత్తయ్య (45) ఉన్నారు.వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన పల్సర్ బైక్‌తో పాటు రాజేంద్ర చారి వద్ద ఒప్పో ఏ54 మొబైల్ ఫోన్,శ్రీనివాస్ వద్ద రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ముగ్గురిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆర్‌టీఓ అధికారులమని లేదా ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందిమని చెప్పి వాహనాలను అడ్డగించి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తే వారి అధికారిక గుర్తింపు కార్డులను పరిశీలించాలని, అనుమానం కలిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

తుంగతుర్తి, నవంబర్ 21,(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షుడు కొండ లింగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మొదటగా మత్స్యకారుల సంఘం జెండాను ఆవిష్కరించి మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు మామిడి నాగరాజు, కొండ రాజు, కొండ పరశు, కొండ వెంకన్న, సుధాకర్, లింగయ్య, రవి, శ్రీను, సంపత్ తదితరులు పాల్గొన్నారు.





అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం కరువు

- మాడుగులపల్లి మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల ఆరోగ్యం పై అంత నిర్లక్ష్యమా?

- పర్యవేక్షణ లేదు-పట్టించుకోని అధికారులు

మాడుగులపల్లి నవంబర్ 21:(ప్రజా జ్యోతి)



చిన్నారులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అంగన్వాడీ కేంద్రాల్లోని పోషకహారం కొరత ఏర్పడుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాడుగులపల్లి మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన పోష్టికాహారం సక్రమంగా అందడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. చిన్నారుల్లో పోషకాహారం లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పాలు, గుడ్లు, బాలామృతం, తదితర పోషకాహార పదార్థాలను అందిస్తుంది. అయితే కొన్ని కేంద్రాలలో సరఫరా సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో ఉన్న ఆహార పదార్థాలను సకాలంలో పంపిణీ చేయకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలే ఆధారంగా ఉంటున్నాయి. అలాంటి కేంద్రాలలో పౌష్టికాహారం అందకపోతే చిన్నారులు ఎదుగుదలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు మండలంలోని అన్ని అంగన్వాడీలో కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్థాలు నిలువలు సరిపడా పంపిణీ వివరాలు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో యాగశాల ప్రవేశం, నేటి నుంచి హోమాలు ప్రారంభం

ముగ్గులు, తోరణాలతో యాగశాల ముస్తాబు

విశ్వశాంతి మహాయాగంలో భక్తజనులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు

కోదాడ టౌన్ ,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):



?కోదాడ పట్టణంలోని వంటిపులి గోపయ్య గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 'శ్రీ కృష్ణ కాలచక్రం 93వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవ' వేడుకల్లో భాగంగా శనివారం యాగశాల అలంకరణ, యాగశాల ప్రవేశం కార్యక్రమాలను



అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు యాగశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో, పూలమాలలతో, మామిడి తోరణాలు కట్టి ఎంతో ఆకర్షణీయంగా అలంకరించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో యాగశాల ప్రవేశం శాస్త్రోక్తంగా జరిగింది. ?ఆదివారం నుంచి ప్రథమ యాగశాలలో వివిధ రకాల హోమాలు, ప్రత్యేక పూజా క్రతువులు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న ఈ మహాయాగ మహోత్సవానికి కోదాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్త మహాజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి, యాగంలో పాల్గొని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాగ కమిటీ నిర్వాహకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి మనుమడి పుట్టినరోజు వేళ దాతృత్వం

– తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు

– మనుమడు పూర్ణాంశ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానానికి 50 వేల సహాయం

కోదాడ టౌన్ ,నంబర్ 21 (ప్రజా జ్యోతి):



అయ్యప్ప స్వామి కరుణా, కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మాలధారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో



శనివారం రామినేని శ్రీనివాసరావు,శ్రీదేవి దంపతుల మనుమడు పూర్ణాంశ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆలయంలోని అన్నదాన కార్యక్రమానికి 50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.?ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాములు చేపడుతున్న 41 రోజుల మండల దీక్ష విజయవంతంగా పూర్తి కావాలని కోరారు. తమ మనుమడు పూర్ణాంశ్ పుట్టినరోజు వేళ అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భగవంతుని సేవలో చేపట్టే ఎలాంటి కార్యక్రమాలకైనా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలు రామినేని శ్రీనివాసరావు, శ్రీదేవి, పెరుమళ్ల సూర్య కృష్ణ, అనూష, తండ్రి నరసింహారావు, తల్లి నిర్మలదేవి, బండారు వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం, హైమావతి, వెంకటరమణ,శ్రీ గౌరీ లను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

- ప్రతి కుటుంబంలో అర్హులైన వారికీ ఐదు లక్షల బీమా భరోసా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మాడుగులపల్లి/నవంబర్ 21:(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమంన్ని మాడుగులపల్లి మండలం కుక్కడం గండ్రవాని గూడెం గ్రామ పంచాయతీలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డిఓ సందర్శించరు. అనంతరం పథకం నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది, ఈ ప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబం లో ఒక్కరికి 5లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తుంది అన్నారు. కుటుంబం లో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితులు మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల గురికాకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి కుటుంబం అర్హులైన వారి వివరాలను సేకరించి ఎవరు ఈ పథకానికి దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ జి. వంశీధర్, సంబంధిత గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రామన్నపేట, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆవనగంటి ఆగయ్య (75) అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి,గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి తో కలిసి అంత్యక్రియల నిమిత్తం ఆగయ్య కుటుంబ సభ్యులకు 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆగయ్య కుటుంబానికి తామందరం ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాశం సతీష్ రెడ్డి, పర్నె మాధవరెడ్డి, అవనిగడ్డ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ నవంబర్ 21(ప్రజాజ్యోతి)





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో భువన గిరి, నియోజవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ బీమా (500000) పథకం ని ఈరోజు మన బి ఎన్ తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం గొప్ప నిర్ణయం అని ఈ పథకం ఉద్దేశం కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించి 500,000 లక్షల రూపాయలు జీవిత భీమా పరిహారం అందించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత పతాకం ప్రధాన ఉద్దేశమని అన్నారు.భీమా జీవితానికి భీమా అని,ఈ పథకాన్ని రేషన్ కార్డు ఉన్న కుటుంబ సభ్యులు అందరూ వర్తింపచేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కబడ్డీలో రాష్ట్ర స్థాయికి పెద్దమునిగల్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరు బాలికల ఎంపిక

దేవరకొండ,, నవంబర్ 21, (ప్రజా జ్యోతి) :







70వ ఎస్‌జీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అండర్--17 బాలికల విభాగంలో పదో తరగతి విద్యార్థిని డి. లక్ష్మి, అండర్--14 బాలికల విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎన్. గౌతమి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. బాలాజీ తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థినులకు శిక్షణ అందించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యేలా కృషి చేసిన పాఠశాల పీడీ కె. వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా ప్రశంసించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఉపాధ్యాయ బృందం ఆకాంక్షిస్తూ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపింది.

యాదాద్రి ని దర్శించుకున్న కార్మిక శాఖ కమిషనర్

భువనగిరి,నవంబర్ 21(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ స్పెషల్ కమిషనర్, ఐఏఎస్,అధికారి పమేలా సత్పతి,కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు,సరగడ కరుణ్ మర్యాదపూర్వకంగా పమేలా సత్పతి ని కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియ జేశారు.



ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం పేదోళ్ల పాలిట వరం : కౌన్సిలర్ జాలిగం విష్ణేష్

భువనగిరి,నవంబర్ 21(ప్రజాజ్యోతి)

ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని 22వ వార్డులో స్థానిక కౌన్సిలర్ జాలిగం విష్ణేష్ ప్రారంభించడం జరిగింది. అర్హులకు ఆన్లైన్ లో స్వయంగా నమోదు చేసి,దాని ద్వారా ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం పేదోళ్ల పాలిట వరమని, దీనిని అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని, నిన్న గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని,ప్రతి రోజు ఇందిరా నగర్లోని కమ్యూనిటీ హాలులో అధికారులు అందుబా టులో ఉండి వివరాలు నమోదు చేస్తారని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీకాంత్, ప్రణయ్, శ్రీధర్ నాయకులు తోట కార్తిక్,సళ్ళ యాదగిరి, మహేందర్, బిక్షపతి, శివతేజ తదితరులు పాల్గొన్నారు.



గుడిపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి

దేవరకొండ, నవంబర్ 21, (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' నమోదు కార్యక్రమాన్ని గుడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకం ద్వారా రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా సౌకర్యాన్ని అందిస్తోందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నామినీ వివరాలతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో బీమా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి తహసీల్దార్ సుహాసిని, మండల విద్యాధికారి శ్రీనయ్య, ఉపసర్పంచ్ శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శి విజయ్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





పేదలకు పట్టాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదు

మల్లు లక్ష్మి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

పెన్ పహాడ్ నవంబర్ 21(ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని అనంతారం గ్రామ ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేసిన పేదలకు పట్టాలు పంపిణీ చేసేంతవరకు సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ తెలియ జేశారు.శనివారం అనంతారం గ్రామంలో ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి గుడిసెలను సందర్శించిఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ 2007 అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలో రైతుల దగ్గర 2.06కుంటల భూమిని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కొనుగోలు చేశారని, కానీ 21 సవంత్సరాలుగా పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయక పోవడంతో పేదలు ఏండ్ల తరబడి ఎదురు చూసినా పలితం లేకపోయిందని అన్నారు. 50 ఏండ్ల క్రితం పేదలకు ఇంటిస్థలాలు చేశారని,అటు తర్వాత ఇంటి స్థలాలు పంచిన దాఖలాలు లేవని దీంతో పెరిగిన కుటుంబ సభ్యులతో ఒక్క ఇంటిలోనే రెండు మూడు కుటుంబాలు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని ఆమె అన్నారు.సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే కొంతమంది పైరవీకారులు గతంలో అమ్ముకున్న రైతుల పట్ల మొసలికన్నీరు కారుస్తూ అడ్డగోడులుగా మాట్లాడుతున్నారని నెమ్మాది విమర్శించారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా తప్పుడు పద్ధతిలో రెవిన్యూ రికార్డులు సృష్టించి ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు పంపిణీ చేసేంతవరకు సీపీఎం ఆధ్వర్యంలో పేదల పక్షాన పోరాడుతామన్నారు.సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు వీరబోయిన రవి అధ్యక్షణ జరిగిన ఈ సమావేశంలో సంఘీభావంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, ఉపాధ్యక్షులు యాతకుల ప్రవీణ్, భూ పోరాట కమిటీ కన్వీనర్ మామిడి అంబేద్కర్, కిరణ్, రమణ, శైలజ, బిందు,, నాగయ్య, వెంకన్న, వెంకటమ్మ, నాగమణి,, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ పై రాజకీయ ప్రచారం చేయడం తగదు

ఆలేరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని అర్హతలు ఉన్నందు నే నాకు వికలాంగుల పింఛన్ మంజూరూ అయిందని ఆలేరు పట్టణానికి చెందిన ఎండి జమల్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ నా ఫోటోను ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. పెన్షన్ కు అర్హుడును కాబట్టే ప్రభుత్వం నాకు పెన్షన్ మంజూరు చేసింది అన్నారు. ఇది ఎవరో వ్యక్తిగతంగా ఇచ్చిన సహాయం కాదు ప్రభుత్వ పథకం ద్వారా నాకు అందుతున్న హక్కు అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా అర్హులైన వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కూడా పెన్షన్లు అందాయి కదా అన్నారు. ప్రభుత్వాలు మారినంత మాత్రాన అర్హులైన వికలాంగుల హక్కులు మారవు అని గుర్తు చేశారు. పెన్షన్ అనేది రాజకీయ పార్టీలకు సంబంధించిన విషయం కాదు అన్నారు. అది అర్హులైన వికలాంగుల హక్కు అన్నారు.



అభివృద్ధికి నోచుకోని క్రాంతి నగర్

ఆలేరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అన్ని వార్డులలో సిసి రోడ్లు మోరీల నిర్మాణం జోరుగా సాగుతుంటే క్రాంతి నగర్ లో వడ్డెర బస్తీ లో



మాత్రం ఇంకా అభివృద్ధికి నోచుకోలేదనీ కాలనీ వాసులు చెబుతున్నారు. మంతపురి రోడ్డులోని గల్లీలో కొత్త కృష్ణ ఇంటి వద్ద 2014లో సీసీ రోడ్డుకు మోరీలకు శంకుస్థాపన చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ శంకుస్థాపన రాయికే పరిమితం అయింది అని బస్తిని అభివృద్ధి చేసిన దాఖలాలు ఇప్పటికీ లేవన్నారు. ఒక ఇంటి ముందు మురికి నీరు మరో ఇంటి ముందుకు ప్రవేశిస్తుందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. గల్లీలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయాయని దోమల బెడద దుర్గంతో కాలనీవాసులు నరకయాదన అనుభవిస్తున్నారన్నారు. తరాలు మారుతున్న కాలనీ పరిస్థితి మారడం లేదు ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్యేలు ఇద్దరు మున్సిపల్ చైర్మన్లు ఇద్దరు కౌన్సిలర్లు మారిన ఈ ప్రాంత అభివృద్ధి మాత్రం జరగడం లేదని కాలనీవాసులు వివరిస్తున్నారు. గత ప్రభుత్వం చేయలేని పని ఈ ప్రభుత్వం కూడా చేస్తుందని ఆశతో ఉన్నప్పటికీ అలాంటి ఆశలు ఇంతవరకు నెరవేర్చలేదని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పాలకులు అధికారులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి గతంలో ఇచ్చిన హామీలను పనుల రూపంలో మొదలు పెట్టాలనీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి

ఘనంగా ధర్మ విఠల్ రెడ్డి 35వ వర్ధంతి

ఆలేరు నవంబర్ 21(ప్రజా జ్యోతి)



పిడిత ప్రజల ప్రియతమ నాయకుడు కొలనుపాక గ్రామ మాజీ సర్పంచ్ ఆలేరు మండల మాజీ ఉపాధ్యక్షుడు రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ ధర్మ విఠలన్న విప్లవ ఆశయా మహోన్నతమైనదని సిపిఐ ఎం డమాగ్రఫీ జిల్లా కార్యదర్శి జనార్దన్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కామ్రేడ్ ధర్మ విఠలన్న 35వ వర్ధంతి సభ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు అధ్యక్షతనా నిర్వహించగా ముందుగా అమరవీరుల స్మారక స్తూపం పై ఎర్రజెండా ను పార్టీ సీనియర్ నాయకులు మామిడాల సోమయ్య ఎగరవేశారు. అనంతరం మాట్లాడారు ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సహదేవ్, కళ్లెపు అడివయ్య ,బీజాడి కుమార్, బాల మల్లేష్ కొమురయ్య వెంకటేష్ సోములు ఐలయ్య బాల నరసయ్య బలరాం మహేష్ మధు శ్రీశైలం సాయిలు సోములు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు....

మోతె నవంబర్21(ప్రజాజ్యోతి):



సూర్యాపేట జిల్లా మోతె మండలం లోని శ్రీ శాంతినికేతన్ పాఠశాలలో శనివారం స్థానిక స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్య ప్రతినిధుల వేషధారణలో బాధ్యతలు చేపట్టి కార్యక్రమాన్ని ఆసక్తికరంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఈఓగా బానోతు నేహాశ్రీ, ఎంఈఓగా కుంచం లోక్షిత్, కరస్పాండెంట్‌గా దోసపాటి తన్విష్, ప్రిన్సిపాల్‌గా రాగీరు రిత్విక్, డైరెక్టర్‌గా బానోతు దీక్షిత్ వ్యవహరించారు. విద్యార్థులు ఆయా పాత్రలను పోషిస్తూ పాఠశాల నిర్వహణ, విద్యా వ్యవస్థలో వివిధ బాధ్యతల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దోసపాటి యల్లయ్య, డైరెక్టర్ ఉప్పుల గోపిచంద్, ప్రిన్సిపాల్ దోసపాటి గోవర్ధన్ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు రాధిక, సుజాత, హమీద, సరిత, సాధిక, రాజేశ్వరి, స్వర్ణలత, ప్రమీల తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులు ప్రత్యక్షంగా వివిధ బాధ్యతలను పోషించడం ద్వారా పాలన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వ్యవహారశైలిపై అవగాహన పొందేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఆలేరు నవంబర్ 21(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వాహకులు కాసుల భాస్కర్ , నరేష్ ఆధ్వర్యంలో ఎస్ ఎల్ ఎన్ ఎస్ వాటర్ ప్లాంట్ ను శనివారం ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎంపీ ఎజాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, ఆత్మ కమిటీ ఆలేరు డివిజన్ చైర్మన్ పిక్క శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువకులు స్వాసక్తితో ఉపాధి సాధించి నలుగురికి సహాయ పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాట శివ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాగర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, నాయకులు ఎగిడి శ్రీశైలం, మంగ నరసింహులు, మల్లెల శ్రీకాంత్, కుల్ల నర్సింలు, జైనువద్దీన్ ,పాండు, పూల శ్రవణ్, గౌస్ ,కిరణ్, మహేష్, సిద్ధులు, భార్గవ్, అరవిందు, శ్రీనివాస్, ఫయజు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి క్రికెట్‌లో సూర్యాపేట కుర్రాడి సత్తా

అలేటి కౌశిక్‌ను అభినందించిన ఎస్పీ నరసింహ

– పోలీస్ శాఖ తరఫున ఆర్థిక సహాయం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21(ప్రజా జ్యోతి):

జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి సూర్యాపేట జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన అలేటి కౌశిక్‌ను జిల్లా ఎస్పీ కె.నరసింహ అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరఫున కౌశిక్‌కు ఆర్థిక సహాయం అందజేశారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత వారం మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన 72వ జాతీయ స్కూల్ గేమ్స్‌లో అండర్-19 క్రికెట్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున కౌశిక్ ప్రాతినిధ్యం వహించాడు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు.పట్టుదల,క్రమశిక్షణ,నిరంతర సాధనతో క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు.యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకొని తమలోని ప్రతిభను వెలికితీయాలని సూచించారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్రానికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కౌశిక్‌ను ఆకాంక్షించారు.సూర్యాపేట పట్టణంలోని ఏఎస్పీ క్రికెట్ అకాడమీలో కోచ్‌ల పర్యవేక్షణలో కౌశిక్ శిక్షణ పొందుతున్నాడు.శ్రీచైతన్య పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అతడు జట్టులో ఆల్‌రౌండర్‌గా రాణిస్తూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం.కౌశిక్ తండ్రి రామారావు సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరసింహ చారి,ఆర్ఐ ప్రవీణ్ కుమార్,ఆర్ఎస్ఐలు సాయిరాం,అఖిల్,కౌశిక్ తల్లిదండ్రులు రామారావు,స్వాతి,క్రికెట్ కోచ్‌లు శ్రీనివాస్,అరవింద్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ మాలాధారణ





నార్కట్ పల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి మండలం నెమ్మాని మాండ్ర గ్రామాల్లో శనివారం శ్రీ ఆంజనేయ స్వామి,అయ్యప్ప స్వాములమాలధారణ కార్యక్రమం అర్చకులు పౌరోహితులు బ్రహ్మశ్రీ గుండెపూడి జానకి రామశర్మ,బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులు అధ్వర్యంలో మాలధారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముందుగా గణపతి పూజ శ్రీ ఆంజనేయ స్వామి మూల విరాట్ కు సిందూరలేపనం ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకం నూతన వస్రాలు పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలాధారణ కార్యక్రమం ' నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అర్చకులు గుండెపూడి కార్తీక్ శర్మ,మణికంఠ చార్యులు,గురు స్వాములు గుఱ్ఱం సత్యం యాదవ్, గంట్ల యాదగిరి రెడ్డి,మారయ్య,రాములు,నెమ్మాని మాండ్ర గ్రామాల నుండి స్వాములు మాలాధరణ ధరించారు. ఈ సంవత్సరం శ్రీ ఆంజనే స్వాములు అయ్యప్ప స్వాములు శివ స్వాములు అధిక సంఖ్యలో వేసినట్లు ఈ మాలాధరణలో కుల మత వర్గ బేదాలు ఉండవు అందరిని స్వామి అని పిలవడం ద్వారా అంత ఒకటే అనే భావం కలుగుతుందని, మన సనాతన ధర్మాన్ని కాపాడు కోవడానికి ఇది ఒక మంచి మార్గం అని అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహచార్యులు వివరించారు.

ఎముకల మజ్జా లోని ప్లాస్మా కణాలకు వచ్చే రక్త క్యాన్సరే 'మల్టిపుల్ మైలోమ '

లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు

- ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ రెడ్డి

73 ఏళ్ల మహిళకు అధునాతన చికిత్సతో ప్రాణం నిలిపిన యశోద వైద్యులు

మిర్యాలగూడ,నవంబర్ 21,(ప్రజాజ్యోతి):

ఎముకల మజ్జలోని ప్లాస్మా కణాలకు వచ్చే ఒక రకమైన రక్త క్యాన్సరే మల్టీపుల్ మైలోమ అని ఇది ఎముకలను దెబ్బతీయడంతో పాటు రక్త కణాల సంఖ్యను తగ్గిస్తుందని ప్రముఖ అంకాలజిస్ట్, మలక్పేట్ యశోద ఆస్పత్రి కన్సల్టెన్సీ డాక్టర్ రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇటీవల నల్లగొండ జిల్లాలోని వాడపల్లికి చెందిన 73 ఏళ్ల మహిళలకు అత్యధిక వైద్య చికిత్స అందించి మల్టిపుల్ మైలోమా నుండి సురక్షితంగా కాపాడినట్లు తెలిపారు. ఈ వ్యాధి మూత్రపిండాలపై, శరీరంలోని క్యాల్షియం స్థాయిపై ప్రభావం చూపుతుంది. వృద్ధులకు షుగర్, బీపీ వంటి ఇతర వ్యాధులు ఉండటం, చికిత్స మధ్యలో ఇన్ఫెక్షన్ రావడం వంటి సందర్భాల్లో చికిత్స మరింత క్లిష్టమవుతుందన్నారు. ఇలాంటి పరిస్థితిలోకూడా సదరు మహిళకు హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు జాగ్రత్తగా పరీక్షించి, ప్రణాళిక ప్రకారం కీమోథెరపీ అందించి ఆమె ప్రాణాలు రక్షించినట్లు తెలిపారు.వృద్ధుల్లో ఎముకల నొప్పి, రక్తహీనత వల్ల నిరంతర నీరసం, మూత్రపిండాల సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు. కొన్నిసార్లు ఇవి మల్టిపుల్



మైలోమా లక్షణాలు కావచ్చుఅని సకాలంలో వైద్య చికిత్సలు అందించాలని ఆయన తెలిపారు. హైదరాబాద్ మలక్పేట్ యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా ఆసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్పేట్ యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. వృద్ధుల్లో ఎముకల నొప్పి, నిరంతర నీరసం, మూత్రపిండాల సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- ప్రభుత్వ కార్యాలయాల్లో లంచగొండితనాన్ని అరికట్టాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,





ఆలేరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

సమస్యలపై దృష్టి పెట్టకుండా విమర్శలు వివాదాస్పద వాక్యాలతో కాలయాపన చేయడం సరికాదని ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సాధించాలని ఇప్పటికైనా రైతందాన్ని ఆదుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా విద్యుత్ కోదలు సాగునీటి కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారని మిగిలిన కొద్దిపాటి పంటలకైన కాపాడుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి సారించకుండా వివాదాస్ వాక్యాలు చేస్తూ ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి మాట్లాడే భాష వ్యాఖ్యలపైనే మేధావులు చర్చించే పరిస్థితి రావడం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని 22 ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచగొండితనాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. విమర్శలకు పరిమితం కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడం పై ప్రభుత్వం దృష్టి సారించాలని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, కౌన్సిలర్లు మౌనిక హరీష్, యాట శివ, కళ్యాణి మధు, పూల శ్రవణ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, అశోక్, జమల్ ,ఫయాజ్ ,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఆలేరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మిరా యువభారత సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు సహకారంతో గత రెండు రోజుల నుండి వాలీబాల్ షటిల్ బ్యాడ్మిన్ పరుగు పందాలలో జరుగుతున్న ఆలేరు బ్లాక్ క్రీడలలో గెలుపొందిన విజేతలకు శనివారం ప్రిన్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





శాస్త్రీయ పరిజ్ఞానంతోనే సమాజాభివృద్ధి

చింతలపాలెం, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, తార్కిక ఆలోచన విధానం, పరిశీలనా నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీవో భూపాల్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచే శాస్త్రీయ ఆలోచన విధానాన్ని అలవర్చుకోవాలని, ప్రతి అంశాన్ని పరిశీలించి వాస్తవాలను తెలుసుకునే ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ దొండపాడు, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో డీఏవీ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో కేజీబీవీ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాయి. విజేతలకు గుడిమల్కాపురం గ్రామ సర్పంచ్ పోలేడి నరసమ్మ మెమెంటోలు, సైన్స్ పుస్తకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ మూడు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈనెల 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా చెకుముకి కన్వీనర్ షేక్ మక్బుల్ పాషా, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యాధినీ విద్యార్థులు పాల్గొన్నారు.



దళిత పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి చేసిన నిందితుడి నీ శిక్షించాలి

-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నార్కట్ పల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో 45వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న దళిత మహిళ చందుపట్ల రమణ(45)పై దాడి చేసిన బాలకృష్ణ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని, శనివారం ఎల్లారెడ్డిగూడెంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో అద్దంకి హైవే పైన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ... నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న చందుపట్ల రమణ చెత్త సేకరిస్తున్న సమయంలో ట్రాక్టర్‌పై నిలబడి చెత్తను అందుకునే క్రమంలో ఇసుకతో నిండిన బస్తాను పైకి ఎత్తలేకపోయింది. దీంతో ఆగ్రహానికి గురైన బాలకృష్ణ అనే వ్యక్తి ఆమెను కులం పేరుతో, అసభ్య పదజాలంతో దూషిస్తూ సెంట్రింగ్ కర్రతో కాళ్లపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టాడు. పక్కనే ఉన్న ప్రజలు అడ్డుకున్నప్పటికీ వినకుండా తిరిగి దాడి



చేసేందుకు ప్రయత్నించడం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం రోజువారీ కూలీ పనిపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న ఒక పేద దళిత మహిళపై ఇంతటి దాడికి పాల్పడటం అమానవీయమైన చర్య. పారిశుద్ధ్య కార్మికులంటే చిన్నచూపు చూస్తూ, వారు ఏమీ చేయలేరనే అహంకారంతోనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బాధితురాలిని ఉద్దేశించి అవమానకరమైన మాటలతో దూషించడంతో పాటు, నిందితుడి తల్లి కూడా దుర్భాషలాడినట్లు బాధితురాలు తెలిపిందన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన ప్రధాన నిందితుడితో పాటు దూషణలకు పాల్పడిన వారిపై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. బాధితురాలికి తగిన న్యాయం చేయడంతో పాటు, ఆమెకు మెరుగైన వైద్యం, భద్రత కల్పించాలి. పారిశుద్ధ్య కార్మికులపై దాడులు పునరావృతం కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. నిందితులను తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి, బీఎస్పీ జిల్లా నాయకులు మేడి వాసుదేవ్, నాగరాజు, శంకర్, శ్రీను, సీఐటీయూ నాయకులు చిక్కుల రమేష్, గ్రామపంచాయతీ కార్మికులు కరోబర్ శేఖర్,మల్లేష్,లచ్చమ్మ, ఈదమ్మ, ఎల్లమ్మ,రేణుక,రజిత, ముత్తమ్మ, నరసమ్మ, పార్వతమ్మ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీల్లో పసునూరు విద్యార్థి ప్రతిభ

- వక్తృత్వ పోటీల్లో జటంగి విష్ణుకు ప్రథమ బహుమతి
- జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక
- విద్యార్థికి అభినందనల వెల్లువ

నాగారం, నవంబర్.21 ప్రజా జ్యోతి.

మండల స్థాయి పోటీల్లో పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ చాటుకున్నాడు. జూనూ (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఎలక్యూషన్ (వక్తృత్వ) మరియు ఇంగ్లీష్ ఒలంపియాడ్ సీనియర్స్ పోటీల్లో పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి జటంగి విష్ణు ప్రథమ బహుమతి సాధించాడు.మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో పోటీపడి తన ప్రతిభను నిరూపించుకున్న విష్ణు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విజేత విష్ణును, అతనికి మార్గదర్శకత్వం వహించిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు కే. విజయలక్ష్మిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ విష్ణు విజయం సాధించాలని ఆకాంక్షించారు.



గాజుల మల్కాపురంలో అయ్యప్ప మహా పడి మండల పూజ

అయ్యప్ప స్వాములు పాల్గొనాలని

గురుస్వామి మామిడి సైదులు పిలుపు

పెన్‌పహాడ్ నవంబర్ 21(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ ఆదివారం అంగరంగ వైభవంగా భారీగా పడినట్టాంబడి పూజలు మహా పడిపూజలు నిర్వహిస్తున్నట్లు ఇట్టి పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గురు స్వాములు భారీగా పాల్గొనాలని సీనియర్ గురుస్వామి మామిడి సైదులు తెలిపినారు.అయ్యప్ప స్వామి నామస్మరణతో గాజులమల్కాపురం గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. అయ్యప్ప స్వామి భక్తుల ఆరాధన, గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించే మహా మండల పడిపూజ మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. 22వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు పెన్‌పహాడ్ మండలం గాజులమల్కాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి మహా మండల పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ మహోత్సవానికి గురుస్వామి మామిడి సైదులు తో మిగతా అయ్యప్ప స్వాములు ముఖ్యంగా ముందుండి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అయ్యప్ప భక్తులను సమీకరిస్తున్నారు. స్వామివారి పూజా కార్యక్రమాలు,పడిపూజ, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారనుంది. అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన స్వాములు, గురుస్వాములు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామికృపకు పాత్రులు



కావాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.మండల పడిపూజ అనేది కేవలం పూజా కార్యక్రమం మాత్రమే కాకుండా భక్తి, నియమ నిష్ఠలు, గురుభక్తి, ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని గురుస్వామి మామిడి సైదులు పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములందరూ, భక్తులందరూ కుటుంబ సమేతంగా మహా మండల పడిపూజ మహోత్సవానికి హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురుస్వామి మామిడి సైదులు కోరారు.

బండ మహేందర్ దంపతులకు సన్మానం

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి

ఆలేరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్ నూతన గృహప్రవేశనికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి శనివారం హాజరై శుభాకాంక్షలు తెలియజేసి వారి దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, నాగరాజు, అశోక్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి వర్ధంతి

ఆలేరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి వర్ధంతి శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలను వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి అనిత, బాల మల్లేష్, పంగ రవి, సాయిలు శ్రావణ్ సునీల్ స్వప్న సునీత జయమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు.



స్వాన్ భరోసానిధి - రావుల గణేష్

- అకాల మరణంతో మృతిచెందిన గణేష్ కుటుంబ సభ్యులకు దాతల సహకారం చాలా అవసరం

- మెరుగు శ్రవణ్ కుమార్

నార్కట్ పల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):

2009 బ్యాచ్ కి చెందిన రావుల గణేష్ అకాల మరణంతో మృతి చెందారు. వారి కుటుంబం అత్యంత పేదరికంలో నివసిస్తున్న వారికి స్వాన్ సభ్యులందరూ దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలను అందజేశారు. మిగతా 90000 రూపాయలను దశదిన కర్మ రోజున వారి పిల్లల మీద ఫిక్స్ డిపాజిట్ చేయడం జరుగు తుందని, ఈ కార్యక్రమానికి స్వాన్ సభ్యులందరూ తప్పనిసరిగా భరసానిధి కి రెండు వందల రూపాయలు చెల్లించాలని, అమౌంట్ ను బ్యాచ్ రిప్రజెంటివ్ కు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

నేరాల నియంత్రణలో వి.పి.ఓల పాత్ర కీలకం

- డీఎస్పీ శ్రీనివాసరెడ్డి



గరిడేపల్లి,నవంబర్ 21(ప్రజా జ్యోతి):

గ్రామీణ స్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ల (విపిఓ) పాత్ర అత్యంత కీలకమని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నా రు.శనివారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా లు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించా లని,డ్రగ్స్,సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృ తంగా అవగాహన కల్పించాలని ఆదేశిం చారు.చదువుకున్న వారే అధికంగా సైబ ర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారని పేర్కొంటూ ప్రతి ఒక్కరికీ సైబర్ నేరాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలని,శారీరక దృఢత్వం కోసం ప్రతిరోజూ కనీసం గంటసేపు వ్యాయా మం చేయాలని సూచించారు.గ్రామాల్లో పోలీసులు ప్రజలతో మమేకమై పనిచే స్తూ,నేరాల నివారణకు నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని సూచించారు.ప్రజ లకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.అంతకుముందు పోలీస్ స్టేషన్ లోని గత మూడేళ్ల నేరాల రికార్డులు,కేసు ఫైళ్లు,పోలీస్



సిబ్బందికి సంబంధించిన పరికరాలు,స్టేషన్ పరిస రాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ చరమంద రాజు,ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్‌తో కలిసి మొక్కలు నాటారు.ఈ తనిఖీలో హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్,ఏఎస్ఐ గౌరీశంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడే మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

వలిగొండ నవంబర్ 21 (ప్రజాజ్యోతి న్యూస్)

మండలంలోని వెంకటాపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు అంగరంగ వైభవంగా జరిగే కల్యాణానికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించాలని ఆలయ ఈఓ వెంకటయ్య కోరారు. కల్యాణోత్సవానికి ముందు వేదపండితులు స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, సర్పంచ్ కర్నెకంటి కలమ్మ యాదయ్య, రామన్నపేట సీఐ రవికుమార్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ధర్మకర్తలు, వేదపండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలో నమోదు చేసుకోవాలి

- శాలిగౌరారం మండల ప్రజలకు ఇందనూరి శ్రీను విజ్ఞప్తి



శాలి గౌరారం/. నల్లగొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 21: (ప్రజా జ్యోతి)

శాలిగౌరారం: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందనూరి శ్రీను కోరారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ పథకం ప్రయోజనాలు ప్రతి అర్హ కుటుంబానికి అందించాలనే ఉద్దేశంతో మండలంలోని అన్ని వార్డుల్లో అధికారులు, వార్డు ఇన్‌చార్జులు, సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. శాలిగౌరారం మండల పరిధిలో రేషన్ కార్డు కలిగిన అర్హులైన కుటుంబాలన్నీ తమకు కేటాయించిన వార్డు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేందుకు కుటుంబ సభ్యులకు సంబంధించిన రేషన్ కార్డు, ఆధార్ కార్డులను వెంట తీసుకెళ్లాలని కోరారు. కుటుంబ భద్రతకు భరోసా కల్పించే ఈ పథకంపై ప్రజలు అవగాహన పెంచుకొని, అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఈ రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని ప్రతి అర్హ కుటుంబం వినియోగించుకోవాలని ఇందనూరి శ్రీను ఈ సందర్భంగా కోరారు.

గౌడ పింఛన్లలో అనర్హులకు చోటు.. విచారణకు డిమాండ్

- ఇతర కులాల వారికి గౌడ పింఛన్లు ఎలా మంజూరు చేశారు?- తప్పుడు ధ్రువీకరణ పత్రాలపై చర్యలు తీసుకోవాలి- లేకుంటే నిరాహార దీక్ష చేపడతాం : గౌడ సంఘం నాయకులు

గరిడేపల్లి,నవంబర్ 21(ప్రజా జ్యోతి):

గౌడ కులస్తులకు సంబంధించిన పింఛన్ల మంజూరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపి స్తూ సూర్యాపేట జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న సేన నాయకు లు గరిడేపల్లి ఎంపీడీవోను కలిసి వినతిపత్రం అందజేశారు.కొన్ని గ్రామాల్లో గౌడ కులానికి చెందని వారికి పింఛన్లు మంజూరు కావ డంపై అధికారులను వివరణ కోరారు.ఎక్సైజ్ శాఖ జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రాలు, లైసె న్సుల ఆధారంగా పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీవో తెలి పారని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన గౌడ కులస్తులకే లైసెన్సులు జారీ చేయాలని, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన వారిపై దీమో 336(3), 337, 340(2), 318(4), భూజ 420,468,471 సెక్షన్ల కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమస్యను పరిష్కరించ కుంటే నిరాహార దీక్ష చేపడతా మని హెచ్చరించారు.త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షుడు అనంతు గురవ య్య గౌడ్,కొప్ప లక్ష్మీనారాయ ణ గౌడ్,రావుల ఆంజనేయులు గౌడ్,నర్సింగ్ నాగసైదులు గౌడ్, బొల్లెపల్లి శ్రీనివాస్ గౌడ్,నర్సింగ్ వినయ్ గౌడ్,కారింగుల గురు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం..

107 ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భువనగిరి,నవంబర్ 21(ప్రజాజ్యోతి)

తెలంగాణ భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించి న కార్యక్రమంలో పట్టణానికి మంజూరైన,107 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు ప్రొసీడింగ్స్‌ను భువనగిరి, నియోజక వర్గ శాసనసభ్యులుకుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కల అని, ఆ కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని అన్నారు. అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి విడతల వారీగా ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతా ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. భువనగిరి పట్టణ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని,నియోజ కవర్గంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి



చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో తమ సొంతింటి కల నెరవేరనున్న నేపథ్యంలో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజాప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు, కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత భీమా...

కుటుంబానికి బరోసా: తహసిల్దార్..

నూతనకల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ప్రతి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు మండల ప్రజలకు సూచించారు.. శనివారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఆయన.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తికి జీవిత బీమా పథకం వర్తిస్తుందని, మిగతా కుటుంబ సభ్యులందరికీ నామినీగా చేసుకునే అవకాశం కల్పించబడిందని ఆయన వెల్లడించారు.. దీనికై 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. అనుకోని పరిస్థితులలో కుటుంబ పెద్దను కోల్పోయినట్లయితే ప్రభుత్వం తరపున ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బక్కహేమ్లతండా సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్, ఉప సర్పంచ్ సురేందర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, గ్రామపంచాయతీ డాటా ఎంట్రీ ఆపరేటర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..

నూతనకల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుండే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని తమ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు అధికారులుగా,ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించి పలువురిని అలరింప జేశారు.కలెక్టర్ గా ఎస్ నిషిత,డీఈవోగా ఎం వీరభద్ర, ఎంఈఓ గా డి శశిత, గ్రామ సర్పంచ్ గా టీ భావగ్న, ప్రధానోపాధ్యాయులుగా డి లక్షిత, ఉపాధ్యాయులుగా వి శివ రాజేశ్వరి, వి యశస్విని, ఎం యశ్వంత్, యు జయశ్రీ, ఎన్ స్నేహ, టీ చైత్ర, డి మోక్షిత, కే యశశ్రీ, ఎం గణపతి లు పాత్రలను పోషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు సోమాని,వీరమల్ల సైదులు, గోసుల వెంకన్న,తోట రాంబాబు,ప్రీ ప్రైమరీ ఇన్స్టక్టర్ దుబాని,గౌతమి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్డీవో తో కలిసి పలు గ్రామాల్లో

ఇందిరా జీవిత బీమా నమోదు ప్రక్రియ పరిశీలన

మిర్యాలగూడ, నవంబర్ 21,(ప్రజాజ్యోతి):

ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్) అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో ఆర్డీవో రమణారెడ్డి తో కలిసి ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పరిశీలించారు. ముందుగా మాడుగులపల్లి మండలం కుక్కడం, గండ్రవాణి గూడెం, దామరచర్ల మండలకేంద్రం





లో భీమా పథకం నమోదు ప్రక్రియను పరిశీలించారు. సిబ్బంది కి ఎదురయ్యే సమస్యలపై అడిగి తెలుసు కుని తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ప్రజలకు బీమా పథకం పై అవగాహన కల్పించారు. ఈ పథకం అనుకోని పరిస్థితుల్లో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఐదు లక్షల బీమా ఆర్థిక భరోసా కల్పిస్తుం దన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పసునూరు పాఠశాల విద్యార్థులకు శ్రీరామ్ ఫైనాన్స్ ప్రోత్సాహం

- చదువుకో తెలంగాణ కార్యక్రమం ద్వారా ప్రతిభావంతులకు లక్షలాది రూపాయల ప్రోత్సాహకాలు
- 23 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు అందజేత

నాగారం, నవంబర్ 21, ప్రజా జ్యోతి

నాగారం మండల పరిధిలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో 'చదువుకో తెలంగాణ' పేరుతో రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు లక్షలాది రూపాయల ప్రోత్సాహక నగదు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష ఫీజుల నిమిత్తం శ్రీ తొట్ల సుధాకర్ రూ.3,000 అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్ర హరికిషన్, ఉపాధ్యాయులు కే. సైదులు, కే. విజయలక్ష్మి, ఆర్. శోభారాణి, బీ. కళమ్మ, జీ. రాజు, కే. వెంకన్న, కే. రాములు, హెచ్. బీ. చారి తదితరులు పాల్గొన్నారు.



నూతన పెన్షన్ పత్రాలు పంపిణీ

చింతలపాలెం, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):

చింతలపాలెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్లకు సంబంధించిన పత్రాలను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐ.ఆండాలు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మోర్తల వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మోర్తల సీతారెడ్డి, సీపీఎం గ్రామ కార్యదర్శి జంగాల పుల్లయ్య, వార్డు సభ్యుడు చింతిరాల సురేందర్, మహత్యం, పంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా, నూతన పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు అండగా నేస్తం సొసైటీ..

- నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం..
- నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో 50 మందికి పౌష్టికాహార కిట్ల పంపిణీ..
- సేవలు అభినందించిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ జయలక్ష్మి.
- సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలి..
- రెడ్‌క్రాస్ చైర్మన్ హేమలత- చిన్నారులకు సేవ చేయడం నా అదృష్టం..
- నేస్తం సొసైటీ వ్యవస్థాపకులు కట్టా వెంకన్న





నల్లగొండ, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):

హెచ్ఐవీ బాధిత చిన్నారులకు అండగా నిలుస్తూ నేస్తం సొసైటీ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 50 మంది చిన్నారులకు హెల్పింగ్ హార్ట్స్, దాతల సహకారంతో పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జయలక్ష్మి, జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. హెచ్ఐవీ బాధిత చిన్నారులకు నేస్తం సొసైటీ ఒక దేవాలయంలా మారిందని కొనియాడారు. చిన్నారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా ఏఆర్‌టీ మందులు వాడాలని సూచించారు. నేస్తం సొసైటీ భవిష్యత్ సేవా కార్యక్రమాలకు తమ సహకారం అందిస్తామని తెలిపారు.డాక్టర్ హేమలత మాట్లాడుతూ.. నేస్తం సొసైటీ సేవలు అభినందనీయమని, రెడ్‌క్రాస్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకులు కట్టా వెంకన్న మాట్లాడుతూ.. కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ శంకర్, ఏఆర్‌టీ వైద్యులు డాక్టర్ హర్ష, డాక్టర్ స్నిగ్ధ మల్లిక, డాక్టర్ ప్రశాంతి, హెల్పింగ్ హార్ట్స్ వైజాగ్ ప్రతినిధి డాక్టర్ మౌనిక, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి వి.సుధాకర్, జిల్లా సూపర్‌వైజర్ కె.సంపతయ్య, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ బి.శ్రీకాంత్, సామాజిక కార్యకర్త చింత లింగస్వామి, ఏఆర్‌టీ సిబ్బంది, చిన్నారుల సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాలవరం పాఠశాలకు ప్రథమ బహుమతి

- అనంతగిరి విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు..
- మండలానికి గర్వకారణం

అనంతగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)



కోదాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో అనంతగిరి మండలం పాలవరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించారు. మండల స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్న విద్యార్థులు పాఠశాలకు ఘనత తీసుకువచ్చారు.ఈ పోటీలో పాలవరం పాఠశాలకు చెందిన సయ్యద్ అల్తాఫ్, పానుగోతు సంగీత, మాతంగి పావని తమ విజ్ఞానం, ప్రతిభతో ఆకట్టుకుని ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. విద్యార్థులను పోటీకి సిద్ధం చేయడంలో గైడ్ టీచర్లు ఎస్. వెంకటరాజు, ఏ. వెంకటేశ్వర్లు కీలక పాత్ర పోషించారు.విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరియాల వెంకటయ్య, గైడ్ టీచర్లు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగా సాధించిన ఈ విజయం పాలవరం పాఠశాలకే కాకుండా అనంతగిరి మండలానికే గర్వకారణమని పేర్కొన్నారు.

మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారమే!

- గంజాయి,మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి
- ఎస్ఐ గోపాల్‌రెడ్డి

నేరేడుచర్ల,నవంబర్ 21(ప్రజా జ్యోతి):

మాదకద్రవ్యాల మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ఐ గోపాల్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు.జిల్లా ఎస్పీ కె.నర్సింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం 'నషా ముక్త్ భారత్' కార్యక్రమం నిర్వహించారు.మై భారత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ దేశాభివృద్ధిలో యువత కీలకమని,గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి సేవించడం,సరఫరా చేయడం,రవాణా చేయడం చట్టరీత్యా నేరమని,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలని,అనుమానాస్పద కార్య కలాపాలు కనిపిస్తే



పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పోలీస్ కళాబృందం సభ్యులు ప్రదర్శనల ద్వారా మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యూత్ ఆఫీసర్ గౌతమ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ పి.నీరజ, ప్రోగ్రాం వాలంటీర్ బి.నాగేందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వన పర్తి శ్రీనివాసులు,అధ్యాపకులు, పోలీస్ కళాబృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు రూ.30 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వలిగొండ నవంబర్ 21 ప్రజాజ్యోతి న్యూస్ :

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన సుమారు రూ.30 లక్షల విలువైన చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు,పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, ఉలిపే మల్లేశం, కాసుల వెంకటేశం, యమ్మ లక్ష్మన్న, ఐటిపాముల రవి తదితరులు పాల్గొన్నారు.



దాబాలో కార్మికుడు మృతి

చిట్యాల నవంబర్ 21(ప్రజా జ్యోతి):

చిట్యాల శివారులోని ధూన్ పంజాబీ దాబాలో పనిచేస్తున్న కార్మికుడు బాద్షా ఫిట్స్ తో మృతి చెందాడు.పోలీసుల వివరాల ప్రకారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో దాబాలో పనిచేస్తున్న బాద్షాకు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో అక్కడే పనిచేస్తున్న తోటి కార్మికుడు అతని చేతిలో ఇనుప వస్తువు పెట్టాడు.అనంతరం బాద్షా తన గదికి వెళ్లి నిద్రపోయాడు.తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో దాబా సిబ్బంది అతనిని నిద్రలేపడానికి ప్రయత్నించగా ఎంతకీ లేవకపోవడంతో పాటు నోటి నుంచి తెల్లటి నురగ రావడాన్ని గమనించి వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందించారు.అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది పరీక్షించి అతను అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.దాబా మేనేజర్ అమర్జిత్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- నూతన పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన ఎన్.వి. సుబ్బారావు

పాలకవీడు, నవంబర్ 21(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్‌పహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం నూతన పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను మండల అధికారులు,మండల తహసీల్దార్ వాజీద్ గ్రామ సర్పంచ్ కేలవత్ కవిత, వార్డు నెంబర్ల తో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎన్.వి. సుబ్బారావు మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పింఛన్ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కలుగుతుందని, వారి జీవనానికి కొంతమేర ఆర్థిక తోడ్పాటు లభిస్తుందని తెలిపారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



లక్కవరంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం

గ్రామ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం..
ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఆర్డీవో

అనంతగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ఆపద సమయంలో అండగా నిలిచేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని లక్కవరం గ్రామంలో ప్రారంభించారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీమా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం గ్రామంలో చేపట్టిన బీమా నమోదు కార్యక్రమాన్ని ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పథకం లక్ష్యాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించే ఈ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భరోసా అందేలా కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.



నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టాలి

- డీజీపీ సీవీ ఆనంద్‌ను కోరిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, నవంబర్ 21, ప్రజా జ్యోతి) :



రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన మండలాలతో పాటు పోలీస్ స్టేషన్లు అవసరమైన ప్రాంతాల్లో కొత్త పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కోరారు.ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌తో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటైన మండలాలు, పోలీస్ స్టేషన్లు లేని ప్రాంతాలు, ప్రస్తుతం ఉన్న పోలీస్ స్టేషన్లకు సొంత భవనాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గంలోని నూతన మండలాలు, మారుమూల ప్రాంతాల ప్రజలకు పోలీసు సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా అవసరమైన చోట కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ కీలకమని, పోలీస్ స్టేషన్లకు సొంత భవనాలు, సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.

నూతన జడ్జిని కలిసిన ఏజీపీ నరసింహారెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :

చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు నూతన న్యాయమూర్తిగా నియమితులైన ఎం.డి. గౌస్ పాషాను ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ) వాకిటి నరసింహారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 11వ తేదీన బాధ్యతలు స్వీకరించిన న్యాయ మూర్తిని ఆయన కలిసి మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు న్యాయసేవలు అందించడంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ కోర్టులో ప్రభుత్వానికి సంబంధించిన కేసుల నిర్వహణ, విచారణ విధానం, పెండింగ్ కేసుల పరిస్థితి, వివిధ కేసుల పురోగతిపై న్యాయమూర్తి ఏజీపీని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కేసుల విచారణకు సంబంధించిన అంశాలపై ఇరువురూ చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



దారితప్పిన చిన్నారులను తల్లి చెంతకు చేర్చిన టూ టౌన్ పోలీసులు..

- రెండు గంటల పాటు గాలించి క్షేమంగా అప్పగింత..

- మానవత్వం చాటిన 2 టౌన్ పోలీసులు..

- టూ టౌన్ పోలీస్ ల సేవలు అభినందనీయం.. పట్టణ ప్రజలు

నల్గొండ నవంబర్ 21(ప్రజా జ్యోతి):



ఆటల్లో పడి దారితప్పిన ఇద్దరు చిన్నారులను నల్గొండ 2 టౌన్ పోలీసులు చాకచక్యంగా గుర్తించి క్షేమంగా తల్లి వద్దకు చేర్చారు. పట్టణంలోని మాన్యంచెల్క ప్రాంతానికి చెందిన ఇద్దరు చిన్నారులు ఉదయం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరి ఆటల్లో పడి దారి తప్పి విద్యానగర్‌లోని వసుధ టవర్స్ అపార్ట్‌మెంట్‌కు చేరుకున్నారు. అక్కడ లిఫ్ట్‌లో ఆడుకుంటున్న చిన్నారులను గమనించిన అపార్ట్‌మెంట్ వాసులు విచారించగా, వారు హిందీలో మాట్లాడటం, ఇంటి చిరునామా



చెప్పలేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు.ఎస్సై సైదాబాబు ఆదేశాలతో కానిస్టేబుళ్లు ఎంఏ ఫరూక్, స్వామి వెంటనే అక్కడికి చేరుకుని చిన్నారుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించారు. వారు తల్లిదండ్రుల పేర్లు, చిరునామా చెప్పలేకపోవడంతో అపార్ట్‌మెంట్ వాసులు చంద్రశేఖర్ రెడ్డి, రేవంత్ రెడ్డి సహకారంతో బైక్‌లపై పట్టణంలోని పలు ప్రాంతాల్లో గాలించారు. ముఖ్యంగా బీటీఎస్, మాన్యంచెల్క ప్రాంతాల్లోని వీధుల్లో సుమారు రెండు గంటల పాటు వెతికారు. చివరకు మాన్యంచెల్కలోని అంగన్వాడీ కేంద్రం వద్ద పిల్లల కోసం వెతుకుతున్నారనే సమాచారం అందడంతో అక్కడికి తీసుకెళ్లగా చిన్నారులను గుర్తించారు. అనంతరం వారి ఇంటికి వెళ్లి ఉదయం నుంచి ఆందోళనతో ఎదురుచూస్తున్న తల్లికి క్షేమంగా అప్పగించారు. బిడ్డలను తిరిగి చూసుకున్న తల్లి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది. చిన్నారులను సురక్షితంగా తల్లి ఒడికి చేర్చిన 2 టౌన్ పోలీసుల సేవలను స్థానికులు అభినందించారు.

టాలెంట్ టెస్ట్ లతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుంది

- మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా

మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

మిర్యాలగూడ, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):

టాలెంట్ టెస్టులతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ అన్నారు. శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జ్యోతిబాపూలే భవన్ లో నిర్వ హించారు. మండలంలోని 34పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రశ్నపత్రాలను పాఠశాల మండల విద్యాధికారి డి.ధర్మానాయక్, జెవివి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకుడు రమణారెడ్డి లతో కలిసి ఆమె గైడ్ టీచర్లు, విద్యార్థుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం నేటి అవసరం అని చెబుతూ విద్యార్థులు తార్కికంగా ఆలోచించి, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంపొందించు కోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ సాంకేతిక ప్రపంచంలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అంతా సైన్స్ బేసిక్ మీదనే ఆధారపడి ఉందన్నారు. ఇలాంటి పరీక్షలు రాయడం వల్ల ముమ్ముందు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవిధంగా దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ బకల్వాడ, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ షాబునగర్ రెసిడెన్షియల్ విభాగంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలకు ప్రథమ స్థానం, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స్ ద్వితీయ స్థానం, ప్రైవేట్ విభాగంలో ఎస్పిఆర్ మెయిన్ బ్రాంచ్, శివాని హై స్కూల్ ద్వితీయ స్థానం లిటిల్ ఫ్లవర్ స్కూల్,



తృతీయ స్థానం, అబ్యాస్, ఆదిత్య పాఠశాలలు నాలుగో స్థానంలో నిలిచారు. విజేతలకు ఉమ్మడి జిల్లా యోగా టీచర్స్ చైర్మన్ కోలా సైదులు సౌజన్యంతో బహుమతులు, సర్టిఫికెట్లను మున్సిపల్ కమిషనర్ శ్రీజారెడ్డి, ఎంఇఓ డి.ధర్మానాయక్ అందజేశారు. ప్రథమ స్థానంలో వచ్చిన పాఠశాలలు నవంబర్ 28న నల్లగొండ జిల్లా కేంద్రంలోజరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్య క్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణమూర్తి, కేశవులు, వెంకటేశ్వర్లు ఉమారాణి, జ్యోతి , మాదవి, సైదిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, పద్మావతి 34 పాఠశాలల గైడ్ టీచర్లు పాల్గొనగా 102 మంది విద్యార్థులకు డాక్టర్ మునీర్ తన కుమార్తె సాధియా పుట్టినరోజు సందర్భంగా పెన్నులు, ఎరుపుల డీలర్ రాజేంద్రప్రసాద్ బిస్కట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

20వ వార్డు ప్రజల కోసం సమ్మిడి వీరారెడ్డి ఫంక్షన్ హాల్లో నమోదు కేంద్రం ఏర్పాటు

- కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 21,(ప్రజాజ్యోతి):

పట్టణంలోని 20వ, వార్డు(రెడ్డి కాలనీ) ప్రజల సౌకర్యం కోసం ఇందిరా కుటుంబ జీవిత బీమా నమోదు కేంద్రాన్ని స్థానిక అసెంబ్లీ వీరారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డిలు తెలిపారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అప్పులను అధిగమిస్తూ అనేక వినూత్న పథకాలతో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరా కుటుంబ జీవిత భీమా పథకం అండగా నిలుస్తుంది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు వార్డు ప్రజలకు అందుబాటులో నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పట్టభద్రుల సమస్యలపై మండలిలో ప్రశ్నిస్తా..

బహుజనుల గొంతుకగా నిలుస్తా.. తెలంగాణ హక్కుల కోసం పోరాడతా..

కృష్ణా జలాల్లో నల్లగొండకు న్యాయమైన వాటా దక్కాలి..

ఉద్యోగాలు.. నీళ్లు.. నిధులే నా లక్ష్యం..

తెలంగాణ రక్షణ సేన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

నల్లగొండ నవంబర్ 21,(ప్రజా జ్యోతి):

పట్టభద్రులు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా నిలుస్తానని తెలంగాణ రక్షణ సేన పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సామాన్య బహుజన బిడ్డగా తనను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపిస్తే పట్టభద్రుల ఆకాంక్షల కోసం నిరంతరం పోరాడతానని తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీ, పీహెచ్డీ పూర్తి చేసిన తాను రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నానని, సాగరహారం, మిలియన్ మార్చ్, అసెంబ్లీ ముట్టడి, సడక్ బంద్ వంటి ఉద్యమాల్లో భాగస్వామినయ్యానని గుర్తుచేశారు. నిరుద్యోగుల సమస్యలే తన రాజకీయ ప్రస్థానానికి పునాదులన్నారు.గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ,



బీఆర్ఎస్ ప్రభుత్వాలు పట్టభద్రుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేకపోయాయని విమర్శించారు. ఉద్యోగ నియామకాల్లో జాప్యం, ప్రశ్నపత్రాల లీకేజీలు, జాబ్ క్యాలెండర్ అమలులో నిర్లక్ష్యం, నిరుద్యోగుల సమస్యలను మండలిలో ప్రస్తావిస్తానన్నారు.

నల్లగొండకు కృష్ణా జలాల హక్కులు కల్పించాలి..

ఫ్లోరోసిస్‌తో ఇబ్బందులు ఎదుర్కొన్న నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాల హక్కులు పూర్తిస్థాయిలో దక్కాలని కోరారు. నాగార్జునసాగర్ నీటి హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు నీళ్లు, నిధులు, యువతకు ఉద్యోగాల కల్పనే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పట్టభద్రులు ప్రలోభాలకు లొంగకుండా తమ సమస్యలపై పోరాడే అభ్యర్థిని ఎన్నుకోవాలని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ కోరారు.

నాగార్జునసాగర్ గర్భంలో ఏపీ అక్రమ సారంగం..

- ఎనిమిది నెలలుగా మంత్రులు ఏం చేస్తున్నారు.:

!మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి :నవంబర్ 21(ప్రజా జ్యోతి):

నాగార్జునసాగర్ గర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమ సారంగం ద్వారా నీటిని తరలించడానికి కుట్ర చేస్తుందని మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు.శనివారం నల్గొండ పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శ్రీశైలం నీళ్లను దోచుకుపోయారని, ఇప్పుడు సాగర్ నీళ్లపైనా కన్నేశారని, తెలంగాణ ప్రభుత్వం నిద్రపోతోందా అని ప్రశ్నించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్న లెక్కలన్నీ అవాస్తవాలని, ఏపీ 290 టీఎంసీలకు పైగా వాడుకుంటే తెలంగాణకు 40 టీఎంసీలు కూడా దక్కలేదని అన్నారు. 128 టీఎంసీలు తెలంగాణ వాడిందంటున్నారని, ఏ ప్రాజెక్టు నుంచి ఎన్ని నీళ్లు తీసుకున్నారో లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి రాసిన లేఖలు ఎక్కడని, జీవో నంబర్లతో సహా ప్రజల ముందు పెట్టాలని అన్నారు. ఏపీ సారంగం నిర్మాణానికి తెలంగాణ అనుమతి ఇచ్చిందా, కేఆర్ఎంబీ అనుమతులు ఉన్నాయా, కేంద్రం ఏం చెబుతోందని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఒక్క చుక్క నీరు కూడా తీసుకెళ్లనివ్వొద్దని, తెలంగాణ వాటా నీటిని కాపాడాల్సిందేనని అన్నారు. నల్గొండ జిల్లా రైతుల కళ్లముందే కృష్ణమ్మ నీళ్లు కిందికి పోతుంటే మంత్రులు ఏం చేస్తున్నారని నిలదీశారు. సాగర్ ఎడమ కాలువ ఎండిపోయిందని, కుడి కాలువ కింద ఏపీ పంటలు పండించుకుంటోందని అన్నారు. సాగర్ నీళ్లతో తెలంగాణ చెరువులు నింపే సోయి ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మంత్రుల ఆత్మలు చంద్రబాబు దగ్గర తాకట్టు పెట్టారా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రయోజనాల కంటే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయా అని ప్రశ్నించారు. నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు కృష్ణా జలాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. కేసీఆర్ హయాంలో చివరి ఎకరం వరకు నీళ్లిచ్చామని, ఇప్పుడు కాలువల్లో నీళ్లు లేక రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. డీ-25, డీ-37, డీ-38, డీ-40 కాలువల ఆయకట్టుకు నీళ్లు ఎక్కడని ప్రశ్నించారు. ఆరుతడి పంటలు వేయమంటున్నారని, నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎలా పండించాలని అన్నారు. కూరగాయలు పండించాలన్నా నీళ్లు కావాలని, రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి పడిగాపులని, ప్రైవేటు వ్యాపారులకు రైతులను అప్పగిస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దళారుల చేతుల్లో పెడుతున్నారని ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో మళ్లీ వలసల పరిస్థితి తీసుకొచ్చారని, రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. ఎనిమిదేళ్లుగా చివరి ఆయకట్టు వరకు నీళ్లిచ్చామని, కాంగ్రెస్ పాలనలో ఒక్కసారి కూడా ఉదయసముద్రం అలుగు దుంకలేదని అన్నారు. నాగార్జునసాగర్‌లో మిగిలిన నీటిని కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ సారంగం నిర్మాణాన్ని ఆపేందుకు ప్రభుత్వం ఏం చేసిందని, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడకపోతే రైతాంగానికి తీవ్ర నష్టం తప్పదని హెచ్చరించారు. కృష్ణా జలాల వినియోగం, నాగార్జునసాగర్ నీటి తరలింపు, ఏపీ సారంగం నిర్మాణం, ధాన్యం కొనుగోళ్లు, రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ ప్రెస్ మీట్‌లో నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, అయితగోని యాదయ్య, కార్పొరేటర్ దొడ్డి రమేష్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, బొజ్జ వెంకన్న, జమాల్ ఖాద్రి, గాదె వివేక్, కోట్ల అశోక్ రెడ్డి, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడిన వ్యక్తిని రక్షించిన టూ టౌన్ పోలీసులు..

పోలీసుల తక్షణ స్పందనతో తప్పిన ప్రాణాపాయం..

- సమయస్ఫూర్తితో రక్షించిన టూ టౌన్ పోలీసులు..

- ఎస్సై , సిబ్బందికి ఎస్పీ అభినందనలు..

నల్లగొండ నవంబర్ 21.ప్రజాజ్యోతి:

ప్రమాదవశాత్తు బావిలో పడిన వ్యక్తిని నల్లగొండ టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా రక్షించి ప్రాణాలు కాపాడారు. పట్టణంలోని సతీష్‌నగర్‌కు చెందిన 38 ఏళ్ల రాసమల్ల రంజిత్ కుమార్ ఇంటి ఆవరణలోని బావిలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. గమనించిన స్థానికులు బయటకు తీసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని తాడు సహాయంతో రంజిత్ కుమార్‌ను సురక్షితంగా బయటకు తీశారు. పోలీసుల సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలతో ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు అభినందించారు.ఈ సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొన్న ఎస్ఐ సైదాబాబు, సిబ్బంది ఎం.ఏ. ఫారూఖ్, బాలకోటి స్వామిలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యమని ఈ ఘటన మరోసారి నిరూపించింది.



